# చిరిగిన బట్టలు, నలగని దుస్తులు

శ్రీ రంధి సోమరాజు

మధు చాలహడావుడిగా ఉన్నాడు. అతనికి చిరాకు హెచ్చయిపోతూంది. తొమ్మిదిన్నరయింది; ఇంకా బట్టలు వేసుకోవడం కాలేదు. ఆనాడు ఏ బట్టలు తొడుక్కోవాలో అతనికో పట్టాన తోచలేదు. పెట్టెలోని బట్టలన్నీ కెలికివేశాడు. ప్రక్కనే కూర్చున్న స్నేహితుణ్ణి సలహా అడగటం - అతను చెప్పిన జత నచ్చకపోవడం; మరి తనకు తోచింది కూడా తన హృదయంలో ఎవ్వరో త్రోసిపుచ్చడం - ఇదంతా చూస్తూవుంటే మధుకు పిచ్చెక్కినట్లుగా ఉంది. అతను జన్మలో ఇలాంటి ఇబ్బంది. పడలేదు. కాని ఏదైతే తనకు మొదట నచ్చలేదనుకున్నాడో, దాన్నే అదేమిటో గాని, పాపం చివరికి ఉపయోగించాలని ఉపక్రమించాడు.

అప్పుడే బయటనుంచి, 'బాబూ' అని ఓ బిచ్చగాడు దీనంగా చెయ్యి చాచాడు.

మధు అటు చూడకుండానే మధ్య వీడిగోడవేమిటని లోలోన గొణుక్కుంటూ, 'వెళ్ళు వెళ్ళు' అన్నాడు.

ఆ బిచ్చగాడు తిరిగి, 'ఒక్క కానీ ఎయ్యండి' బాబూ అన్నాడు.

మధు బనియను వేసుకుంటూ, 'కానీ లేదు గీనీ లేదు వెళ్ళు' అని, ఆపదాలు నొక్కుతూ, అందుకు తగ్గట్టుగా చేయి ఆడించాడు ఎంతో విసుగుదలతో. అతని దృష్టి అంతా ఆ బట్టలు నలగకుండా ఎట్లా తొడుక్కోవాలో అన్న విషయంపై కేంద్రీకరించబడి ఎంతో పనితనాన్ని ప్రదర్శించుకుంటూంది. ఈ కష్టాన్ని గుర్తించలేని ముష్టివాడు 'పిల్లలతో మలమల మాడి పోతున్నాం బాబూ' అన్నాడు.

మధుకు కోపంతో కవిత్వం కూడా తన్నుకొచ్చింది. అతను, 'ఇక్కడ మే మేమీ కిలకిల కులుకుతూ, కూర్చోడం లేదు. దయచెయ్యి.' అన్నాడు. అలా అని తను చెప్పినదాంట్లో ఏదో నవ్వుకోవడానికి వీలైన విషయం ఉందని అనుకున్నాడో ఏమో, స్నేహితుని వైపుచూసి తన కళ్ళల్లో కాస్త చిరునవ్వు మెరిపించాడు. అప్పటికా స్నేహితుడు ఏవో ఊహల్లో మునిగినవాడై, మధు వైపు ఓపిచ్చి చూపు ప్రసరించి ఊరుకున్నాడు. మధు కాస్త నిరుత్సాహపడ్డాడు. కాని దుస్తులు ధరించడం విషయంలో మాత్రం కించిత్తూ అజాగ్రత్తపడలేదు. బిచ్చగాడు అంతటితో మధును వదలి వెళ్ళనూ లేదు. వాడు చాలపొడవుగా ఉన్నాడు. కాళ్లు ఎంతో నిడివిగా ఉన్నాయి. చేతిలో పొట్టికర్ర, నడుం కొద్దిగా వంగి ఉంది. నెత్తిమీద ఓ పాతిక అంగుళం ఎత్తున తెల్లని జుత్తు ఉంది. గడ్డం అంతకు తక్కువగానే ఉంది గాని అది అక్కడక్కడ అసంపూర్తిగా మొలచి మొగం చాల వికారంగా ఉంది. ముత్తం మీద అతని మొగం రైలుగట్టు కిరుప్రక్కలా నిప్పురవ్వలు పడి అక్కడ ఉన్న గడ్డి కొద్ది కొద్దిగా తగులబడి కొంచెం పచ్చగా కొంచెం నల్లగా కాలి అరిన పేడులా ఉన్నట్టు వికృతంగా ఉంది. వాని కళ్లు లోతుకు దించుకొనిపోయి గాజుకన్నులు రెండు అక్కడ అతికించినట్లుగా న్నాయి. వానిముందు ఒక చిన్న కుర్రాడు వాని రెండవ చేతిని పుచ్చుకొని నిలచి ఉన్నాడు. వాని వెనుక ఒక పెద్ద కుర్రవాడు తండ్రిపై మీద ఉన్న నల్లని చింకి మురికిగుడ్డను ఒక చేత్తో పుచ్చుకొని రెండవ చేతిలో భిక్షా పాత్ర నందుకొని ఎటో చూస్తున్నాడు. ముందున్న పసివాని జుట్టు రాగిబొచ్చువలె ఉంది. వాడి బుగ్గలమీద ఏడుపు కన్నీళ్ళ మరకలున్నాయి. వాడి కొక గోచీ ఉంది. వాడి ఒళ్ళంతా దుమ్ముకొట్టుకొని ఉంది. వెనుకనున్న వాని నెత్తిమీద పుట్టెడు తల ఉంది. అది అట్టలుకట్టి ఉంది. వాడు చినిగి పోయిన పెద్ద మిలటరీ చొక్కా తొడుగుకొని ఉన్నాడు.

బిచ్చగాడు, 'ఒక్క కానీ ఇప్పించండి బాబూ...దరమ పెబువులు' అన్నాడు.

మధుకు ఎక్కడలేని కోపము విసురుగా వచ్చింది. అట్లా రావడానికి కారణం వాడి పేంటు ఒకచోట కొద్దిగా మడతబడింది.

'నీకు కాదురా...వెళ్లమంటూంటే...' అని ఒక్క అరుపు అరచి మధు, 'వెధవ... ఇందాకటినుంచి చెప్తున్నా కదలడు మాడు' అని స్నేహితునివైపు చూశాడు. ఈ మాట విన్న ఆ మిత్రుడు ఓ నవ్వునవ్వి ఊరుకున్నాడు. ఈ నవ్వులో ఏమున్నదో మరి అది ఏ అర్థాన్ని మధుకు అందించినదో కాని, మధు విసురుగా, 'వెళ్లు. ఇక్కడే నుంచి' అని విపరీతంగా గద్దించాడా బిచ్చగాణ్ణి. బిచ్చగాడు అంతటితో వెనుకంజ వేయలేదు. ఇంకా అతడాశ విడనాడలేదు. ప్రభువులు వాడ్ని వదిలించుకోవడానికి విసిగిపారేసిన కానీ అయినా ఆ కానీలో విసుగుదలేముంటుంది? సరిగదా అది హాయిగా మారుతుంది. అంచేత అతను కోపగించిపారేసినా పది తిట్టి పారేసినా ఎలా చేసినా మరేం ఫరవాలేదు. ఎలా పారేసినా కానీ కానీయే!

అందుకనే బిచ్చగాడు, 'కాత్త కనికరించండి బాబూ' అన్నాడు చాల జాలిగా. ఇహ మధు కోపాన్ని ఆపుకోలేకపోయాడు. 'ఒకసారి చెప్తే చాలదు రా...ఫో... ఇక్కడనుంచి...ఊ వెళ్ళు...' అన్నాడు కళ్లెర్రజేసి, బిచ్చగానివైపు తేరి పారజూసి. బిచ్చగాడు, 'బాబూ ఒక కానీ ఇయ్యి బాబూ...పిల్లలతో...' అని ఇంకా ఏదో అనబోతూవుంటే — 'వెధవా ... నీకు కాదురా చెప్పేది.' అని మధు ఆకసం ఊడి పడేట్టుగా అరిచాడు. ఇహ బిచ్చగాడు మరి లాభం లేదనుకొని అక్కడనుంచి కదలిపోతూ, 'ఈ బాబేమి ఏత్తాడు లేరా...పద పద... ఈ ఏసాల బాబులికి రోసాలు జాత్తి' అన్నాడు. అన్న తరువాత ఇంకా ఏదో తిడుతూన్నట్టుగానే వినిపించింది మధుకి. మధుకి బిచ్చగాని వెనకాలే వెళ్ళి వాణ్ణి పడతన్నాలనిపించింది. కాని అతణ్ణి ఏ సభ్యతా శక్తి ఆపిందో తెలియదు; మిత్రుని వైపు చూసి, "చూశావా వాడెలా తిడుతున్నాడో... పెడితే పెళ్ళి పెట్టకపోతే చావూ కోరుతా రీ వెధవలు...అడిగినవా

ళ్ళందరికీ మనం ఎక్కడనుంచి తెచ్చి ఇయ్యగలం? ఇవ్వకపోతే వీళ్ళ తిట్లు పడాలన్నమాట! నీచపు వెధవ. ఎంతలో దిగజారి పోయాడు!" అని తల దువ్వుకొనడం మరోకసారి పూర్తిచేసి అద్దంలో ఇంకోకసారి ముస్తాబునంతా సరిచూసుకొని, 'పదరా పోదాం... టైమయిపోయింది. ఈ పాటికే ఆ కమీషనరు వచ్చేస్తాడనుకుంటాను. ఆ అ. ఎంతదూరంలే. సైకిళ్ళ మీద పోతాంగా.' అంటూ సైకిలుమీద అతిజాగ్రత్తగా కూర్చుని సున్నితంగా దాన్ని త్రొక్కుతూ, మధు స్నేహితునితో బయలుదేరాడు. త్రోవలో మధు మిత్రునితో 'ఆ కమీషనరు ఓ పట్టాన ఇస్తానన్నాడనుకున్నావేమిటి? ఎన్ని రికమండేషన్లు చేయించవలసి వచ్చింది! మొత్తంమీద ఒప్పుకున్నాడనుకో. ఇంక ఇవాల్టితో మన నిరుద్యోగం పీడ మన నుంచి దొలు తియ్యవలసిందే! ఇంక మా నాన్న గొడవ సన్నగిల్ల కేమౌతుంది? అప్పుడే మొన్న మా నాన్న ఏమన్నాడో తెలుసా? ఎవరో ఈ ఉద్యోగం సంగతి తెలిసి పిల్లనిస్తామని అప్పుడే దగ్గఱకు చేరారట. నేను 'ఊ' అంటే ఆ ముడిబండ మనకు తగిలించేసేవారే. నేనుమాత్రం అందు కొప్పుకోలేదు. అసలు మనం ఒక సంవత్సరంపాటైనా ఈ ఉద్యోగం మజా అనుభవించకపోతే ఎలారా... ఏమంటావ్? వెనక ఆ కిళ్ళీ కొట్టుగాడి కెంత పాగనో.. జీతం రాగానే వాడి బాకీ తీర్చేసి, కొత్తా ఇంకొకడి దగ్గఱకు మార్చెయ్యాలి.

ఈ ఉద్యోగంవచ్చిందని తెలియగానే వాడిక ఈబాకీ అడగటం మానేస్తాడనుకుంటాను. అయినా సరే వాడిదగ్గఱ ఇహ ఏమీ కొనగూడదు. మొన్న పదిమందిలో ఎంత ఖచ్చితంగా నిలేసి అడిగాడు! ఆ మాత్రం తీర్చకుండా ఎగేస్తామనుకున్నాడు కాబోలు!

ఇంతలో మునిసిపల్ ఆఫీసు వచ్చేసింది. స్నేహితులిద్దరూ సైకిళ్లు దిగారు. మధు కమీషనరు గారి గదివైపు నడకసాగించాడు. స్నేహితుడు బైటసైకిళ్లవద్ద నిలచి ఎటో చూస్తున్నాడు.

కమీషనరుగారి గది వైపు వస్తూన్న మధుని, విలువైన అందాలకుసుమాలలో మెరసి పోతూన్న మధుని బంట్రోతు నాగయ్య అడ్డుపెట్టలేక పోయాడు. మధు అతనివైపు చూడకుండానే తిన్నగా కమీషనరు గారి గదిలో ప్రవేశించాడు. మధు ఆగదిలో అడుగుపెడుతూనే 'గుడ్‌మార్నింగ్ సర్' అన్నాడు. కమీషనరు మధు మొగం చూడగానే మొగం చిట్లించి, ఎవరు మీరన్నట్టు చూశాడు. మధు, '[illegible]



"అచ్చే ఏమీ లేదు చిరిగిన బట్టలకు, నలగని దుస్తులకు తేడా ఏమిటా అని ఆలోచిస్తున్నాను." అన్నాడు.

పంపించారండి... మీతో చెప్పారట కదండీ' అంటూ చేతిలోని అప్లికేషను ఇచ్చాడు. కమీషనరు గారు 'సారీ... ఆపోస్టులో ఇప్పుడే ఒకర్ని నియమించడమైంది. మళ్ళీ ఖాళీలు వచ్చినప్పుడు పిలుస్తాలెండి' అన్నాడు.

ఈమాటతో మధు మొగం ఒక్కసారిగా పాలిపోయింది. అతని కేమీ మాట్లాడాలో తోచలేదు. కాని, 'మీరు కొంచెం అనుగ్రహించాలండి... చాలా పేదవాణ్ణి. మీరు దయచూపకపోతే...' అన్నాడు. కమీషనరు గారు విసుగుతో, 'ఇక్కడి పరిస్థితులు మీకు అర్థం కావు. ఇక మీరు వెళ్ళండి' అన్నాడు. మధు కాళ్లు విపరీతంగా వణికి పోతున్నాయి. అతని గుండె విపరీతంగా కొట్టుకోవడం మొదలుపెట్టింది. అతను, 'నేను చాల పేదవాణ్ణండీ... మీరు......

(39-వ పేజీ చూడండి)

అప్పటికి ఆవిషయాన్ని గురించి చర్చ సర్దుమణిగి పోయింది.

ఆరోజు సాయంత్రం రేడియో ట్యూను వేసి కూర్చున్నాను. సిలోన్ స్టేషన్ రికార్డులు వినిపిస్తున్నాయి. మా అమ్మ అప్పుడే దీపం వెలిగించి లోనికి వెళ్ళింది.

"సుందరమ్మగారు లేరబ్బాయి?" అని నెత్తిన ముసుగు వేసుకున్న ఒక వితంతువు వచ్చి అడిగింది.

"దొడ్లో వుంది వెళ్ళండి" అన్నాను.

ఇంతలో చటుక్కున గుర్తు వచ్చి "ఆరి వెధవా ఎంతలో వేశావు! అన్ని వేషాలకీ సరిపోతావురా! అరే ఆ నడక ఎప్పుడు నేర్చుకున్నావురా?" అంటూ వెంబడించాను.

ముసుగులో వాడు గొణుక్కుంటున్నట్లు వినిపించింది "సుందరమ్మగారూ! నాలుగు కరివేపాకు రెమ్మలు కోసియిస్తారూ" అంటూ చెట్టుక్రిందకు వెళ్ళాడు.

పాదులు బాగుచేస్తున్న మా నాన్నగారు చూశారు. "ఉహూ యింకేం ఆ వేషమూ వేసుకొచ్చా! వెధవ వేషాలు ఎప్పుడూనూ. వేళా పాళా లేదూ" అంటూ చేతిలోని దోకుడు పార పక్కనిపెట్టి నెత్తిన ఒక్కటిచ్చారు నాన్నగారు.

"ఇంకొక్కటి యింకొక్కటి" అన్నాను.

ముసుగులోని మనిషి విస్తుపోయింది. ఆమెకు యిదేం అర్థం కాలేదు" యిదేమంటోయ్ యిలా కొడ్తున్నారు?" అంటూ వెనక్కు వెనక్కు వెళ్ళింది.

నేను చూసి "సూర్యనారాయణరావుగారి తల్లి నాన్నా" అన్నాను.

"ఆఁ" అన్నారు నాన్న నిర్ఘాంతపోయి.

ఈహాంగామాకు యింట్లో వంట చేసుకొంటున్న మా అమ్మ వచ్చింది.

"ఏదో చూడలేదండీ, పొరపాటు జరిగిపోయింది. ఏమీ అనుకోకండీ. ఆకుఱ్ఱవెధవలు వేసిన వేషం అనుకున్నాను. వేరే భావించకండీ" అంటూ ప్రాథేయపడ్తున్నారు నాన్న.

రవణమ్మకు ఏమీ అర్థంకాక అలాగే స్తంభించిపోయి చూస్తూ వూరుకుంది.

ప్రొద్దుట జరిగిన నాటకం అంతా రవణమ్మకు చెప్పి "పిల్లలని అలా చెయ్యి చేసుకున్నారు కాని మీబోటి పెద్దవాళ్ళను అలా చెయ్యి చేసుకుంటారా? వారికి ఆమాత్రం తెలియదూ" అంటూ సర్ది చెప్పింది అమ్మ.

"వారుమాత్రం ఏం చేశారు లేండి. ఈరోజుల్లో పిల్లలు మరీమితిమీరిపోతున్నారు" అంటూ యింటికి దారితీసింది రవణమ్మ. ★

# చిరిగిన బట్టలు, నలగని దుస్తులు

(21-వ పేజీ తరువాయి)

తప్పక.....' అని ఇంకా ఏదో అనబోతూన్న మధుని వినిపించుకోకుండానే కమీషనరు, 'ఇహ మీరు వెళ్ళండి' అన్నాడు. అంటూ ఆయన ఏవో కాగితాలలో తల దూర్చాడు. మధు పెదవి ఆ దెబ్బతో అదోలా వణకింది. అతని నాలుక ఏదో చెప్పబోయి నోటిలోనే అర్థరహితంగా కదలి ఊరుకుంది. అతని నుదురు చెమర్చింది. అతని కళ్లముందు కిళ్ళీ కొట్టువాడు 'హిహిహీ' అని ఏదో అంటూన్నట్టు ఓ సినిమాబొమ్మ నిలచింది. మధు మెల్లగా, 'సార్' అన్నాడు కమీషనరుగారి ముందుకు దీనంగా వంగి. కమీషనరుగారు ఇదంతా గొడవగా ఉందే అనుకుంటూ 'నాగయ్యా! వీరిని బయటకు తీసుకెళ్ళు' అన్నారు, టేబిలుమీద ఉన్న గంట మ్రోగించి, తల ఎత్తకుండానే.

మధు మొగం పాపం వికృతంగా మారిపోయింది. అతనికి తెలియకుండానే పళ్ళు పటపట లాడాయి. బయటకు స్నేహితుడున్న చోటికి ఎలా నడచివచ్చాడో చెప్పలేం. ఆ మిత్రుని దగ్గఱకు వచ్చేప్పటికి అతని నోటినుండి ఎన్ని రకాల తిట్లు బయటపడ్డాయో అంతకన్నా చెప్పలేం. పది నిమిషాలవరకూ స్నేహితునితో ఏ సంగతీ మాట్లాడలేకపోయాడు. అతి కష్టం మీద జరిగిన సంగతి అనేక బూతుల కలయికతో అతని నోటినుంచి బయట పడేప్పటికి చాల టైము తీసుకుంది.

ఇదంతా విని ఆ స్నేహితుడు మధు కష్టాన్ని ఏమాత్రం గుర్తించకుండా పకపకా నవ్వడం మొదలుపెట్టాడు. మధు, మిత్రునివైపు వింతగా చూసి, "ఎందుకురా నవ్వుతావు' అన్నాడు. ఆ చెలికాడు కాస్సేపు జవాబు చెప్పలేదు. కాని చివరికి చెప్పేశాడు. 'అబ్బే ఏమీ లేదు... చిరిగిన బట్టలకు, నలగని దుస్తులకు తేడా ఏమిటా అని ఆలోచిస్తున్నాను' అన్నాడు.

మధుకు ఓ పట్టాన అర్థం కాలేదు. అంచాత 'అంటే ?' అన్నాడు. దానికా మిత్రుడు, "అబ్బే ఏమీలేదు. ఆ బిచ్చగానికీ, బియ్యే చదివిన నీకూ దుస్తుల్లో తప్ప తేడా ఎందులో ఉన్నదా అని. చదువులేని ఆ ముసలి బిచ్చగానికన్నా హీనంగా దిగజారిపోయిన నీ సంస్కారానికి ఏడవాలో నవ్వాలో బోధపడటం లేదు. ఆ తిట్లవల్ల నీకు ఒరిగేదేమిటో నాకంతకన్నా అవగాహన కావడం లేదు"

ఇలా అనేసరికి మధు నిశ్చేష్టుడై అలాగే శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు పాపం! ★

కాంచన ద్వీపం
వెల 1-8-0
పోస్టుఖర్చులు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.